



# ఆరోగ్యజ్యోతి





సంపుటి-1, సంచిక-10, 20 ఆగస్టు 2026 ఎడిటర్ : కే నరేష్ కుమార్ పేజీలు-4 వెల రూ.5/- www.aarogyajyothi.com




**ఆరోగ్య జ్యోతి, వెబ్ డెస్క్:** మాతృత్వం కోసం రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఓ మహిళకు ఆమె అక్క అపూర్వమైన కానుక అందించింది. పుట్టుకతోనే గర్భాశయం లేకపోవడంతో తల్లి కావడం సాధ్యం కాదని భావించిన ఆ మహిళకు, అక్క తన గర్భాశయాన్ని దానం చేయడంతో ఇప్పుడు గర్భం దాల్చింది. ప్రస్తుతం ఆమె 26 వారాల గర్భంతో ఆరోగ్యంగా ఉండటం వైద్యరంగంలో అరుదైన విజయంగా నిలిచింది.

### పుట్టుకతోనే గర్భాశయం లేదు

బ్రిటన్‌కు చెందిన 36 ఏళ్ల లారెన్ ఫౌలర్ అరుదైన జన్యుపరమైన లోపంతో జన్మించింది. ఈ లోపం కారణంగా ఆమెకు పుట్టుకతోనే గర్భాశయం లేదు. అయితే అండాశయాలు మాత్రం ఆరోగ్యంగా ఉండటంతో అండాలు ఉత్పత్తి అవుతున్నాయి. గర్భాశయం లేకపోవడంతో సహజంగా గర్భాన్ని మోసే అవకాశం ఆమెకు లేకుండా పోయింది

.

### అక్క చేసిన అపూర్వ త్యాగం

మాతృత్వం కోసం ఎదురుచూస్తున్న చెల్లెలి పరిస్థితిని చూసిన ఆమె 40 ఏళ్ల అక్క కెల్లీ ముందుకొచ్చింది. ఇప్పటికే ముగ్గురు పిల్లలకు తల్లైన కెల్లీ తన గర్భాశయాన్ని చెల్లెలికి దానం చేసేందుకు అంగీకరించింది. దీంతో వైద్యులు అత్యంత సంక్లిష్టమైన గర్భాశయ మార్పిడి శస్త్రచికిత్సకు సిద్ధమయ్యారు.

### తొమ్మిది గంటలకు పైగా శస్త్రచికిత్స

వైద్యుల బృందం తొమ్మిది గంటలకు పైగా శ్రమించి గర్భాశయ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. అనంతరం వైద్య విధానం ద్వారా సిద్ధం చేసిన పిండాన్ని గర్భాశయంలో ప్రవేశపెట్టారు. అది విజయవంతంగా అభివృద్ధి చెందడంతో లారెన్ గర్భం దాల్చింది.ప్రస్తుతం గర్భం 26 వారాలకు చేరుకుంది. తల్లి, గర్భంలోని శిశువు ఆరోగ్యాన్ని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటన గర్భాశయం లేకపోవడం వంటి తీవ్రమైన సమస్యలతో బాధపడుతున్న మహిళలకు కొత్త ఆశను కలిగిస్తోంది.

### 20 ఏళ్ల నిరీక్షణకు ఫలితం

మాతృత్వం కోసం సుమారు 20 ఏళ్లుగా ఎదురుచూస్తున్న లారెన్ తన అనుభవాన్ని పంచుకుంటూ, శస్త్రచికిత్స అనంతర కోలుకునే ప్రక్రియ ఎంతో కష్టంగా సాగిందని తెలిపింది. శారీరకంగా, మానసికంగా ఎన్నో సవాళ్లు ఎదురైనా తన లక్ష్యాన్ని వదులుకోలేదని పేర్కొంది.ప్రస్తుతం లారెన్, గర్భంలోని శిశువు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. గర్భధారణ పూర్తయిన తర్వాత అక్టోబర్‌లో శస్త్రచికిత్స ద్వారా ప్రసవం చేయాలని వైద్యులు భావిస్తున్నారు.ఒక అక్క త్యాగం.. ఒక చెల్లెలి 20 ఏళ్ల నిరీక్షణకు ముగింపు.. వైద్య విజ్ఞానం తోడవడంతో మాతృత్వానికి కొత్త మార్గం ఏర్పడింది.




**ఆరోగ్య జ్యోతి, వెబ్ డెస్క్:** టాలీవుడ్ యంగ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని తన ఉదారతతో అభిమానుల హృదయాలనుగెలుచుకున్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి అభిమాని శశిభవ్యతతో బుధవారం వీడియో కాల్లో మాట్లాడి, ఆమె వైద్య ఖర్చులన్నీ తానే భరిస్తానని ప్రకటించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం దుప్పలపూడి గ్రామానికి చెందిన శశిభవ్యత గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో పోరాడుతోంది. అయితే, ఈ చిన్నారికి హీరో రామ్ అంటే ఎనలేని అభిమానం. రోజువారీ జీవితంలో రామ్ పేరు చెబితేనే ఆమె ఆహారం తింటూ, మందులు వేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఈ విలక్షణమైన అభిమానానికి సంబంధించిన వార్తలు, వీడియోలు గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.

### వీడియో కాల్ ద్వారా మాటిచ్చిన హీరో....

ఈ వీడియోలు చూసి స్పందించిన హీరో రామ్, స్వయంగా బుధవారం శశిభవ్యతకు వీడియో కాల్ చేసి మాట్లాడారు. సంభాషణ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే స్వయంగా వచ్చి నిన్ను కలుస్తానని చిన్నారికి మాటిచ్చారు. అంతేకాకుండా, సరైన సమయానికి ఆహారం తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా వేసుకోవాలని ఆప్యాయంగా సూచించారు. కేవలం మాట వరకే పరిమితం కాకుండా, శశిభవ్యతకు కావలసిన వైద్య ఖర్చులు, మందులు, ఫుడ్ ఖర్చుల మొత్తాన్ని తానే భరిస్తానని రామ్ పోతినేని హామీ ఇచ్చారు. తీవ్ర నిరాశలో ఉన్న ఆ కుటుంబానికి రామ్ అందించిన ఈ భరోసా కొండంత ధైర్యాన్ని ఇచ్చింది. నెటిజన్లు, అభిమానులు రామ్ చేసిన ఈ సాయానికి 'రియల్ హీరో' అని ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఏపీలో జూనియర్ డాక్టర్లకు గుడ్ న్యూస్...ఉపాకార వేతనం పెంపు..

**ఆరోగ్య జ్యోతి, వెబ్ డెస్క్:** తమ స్టైఫండ్ పెంచాలంటూ ఏపీ వ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు నిరసనకు దిగిన విషయం తెలిసిందే.అయితే వారికి ప్రభుత్వం ఊరట కల్పించింది. ఉపకార వేతనం పెంచుతున్నట్లు ప్రకటించింది. జూడాలకు 5 శాతం పెంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 30 శాతం పెంచాలని జూనియర్ డాక్టర్లు కోరారు. అయితే 5 శాతం మాత్రమే పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రకటన చేసింది. పెంచిన ఈ శాతాన్ని 2026 జనవరి 1 నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడించింది. అంతేకాదు ఇక నుంచి పీజీతో పాటు సూపర్ స్పెషాలిటీ విద్యార్థులకు ప్రతి ఏటా స్టైఫండ్ 3 శాతం పెంచనున్నట్లు స్పష్టం చేసింది. జూనియర్ డాక్టర్లు తక్షణమే విధుల్లోకి చేరాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

### 8 రోజులుగా ఆందోళనలు

కాగా తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు 8 రోజులుగా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాకపోవడంతో సోమవారం నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేశారు. అత్యవసర సేవలను నిలిపివేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్



చేశారు. పెరుగుతున్న ఖర్చుల మేరకు స్టైఫండ్ను 30 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. సీనియర్ వైద్యుల పదవీ విరమణ 62 నుంచి 65 ఏళ్లకు పెంచుతూ తెచ్చిన ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనల ప్రకారమే అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించాలని జూడాలు డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వం స్పందించి స్టైఫండ్ శాతం పెంచుతున్నట్లు ప్రకటన చేసింది.

# అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలకు అండ ఎవరు?

సంగారెడ్డి మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నా.. సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగాల భర్తీలో నిబంధనలు పాటించలేదని, సరైన నోటిఫికేషన్ లేకుండానే ఏజెన్సీల ద్వారా నియామకాలు చేపట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ అధికారుల నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### నోటిఫికేషన్ లేకుండానే నియామకాలా?

ఉద్యోగాల భర్తీకి సంబంధించి సరైన నోటిఫికేషన్ జారీ చేయకుండానే ఏజెన్సీల ద్వారా నియామకాలు చేపట్టారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఉద్యోగ ప్రకటనలు ఇచ్చారా? దరఖాస్తులు స్వీకరించారా? అభ్యర్థుల ఎంపిక ఏ విధంగా జరిగింది? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

### నామ్‌కే వాస్తే ఉద్యోగ ప్రకటన

ఉద్యోగాల భర్తీ నేపథ్యంలో కొన్ని ఏజెన్సీలు పేరుకు మాత్రమే ఉద్యోగ ప్రకటనలు ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం కాగితాలపై ప్రకటనలు ముద్రించి వాటిని ఫైళ్లలో జతచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత రికార్డులను పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### ఒక్కో పోస్టుకు లక్షల్లో వసూళ్లా?

ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఒక్కో పోస్టుకు లక్షల రూపాయలు వసూలు చేశారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిజానిజాలను నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

### ఏజెన్సీలపై చర్యలు ఎప్పుడు?

నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు చేపట్టినట్లు విచారణలో తేలితే సంబంధిత ఔట్సోర్సింగ్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ సంస్థల్లో నియామకాలు చేపట్టకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.నియామక ప్రక్రియలో ఏజెన్సీలకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కళాశాల సిబ్బంది పాత్రపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### అసలు ప్రశ్న ఇదే..

ఔట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీపై ఇన్ని ఆరోపణలు వస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదు? నియామకాలు నిబంధనల ప్రకారమే జరిగితే సంబంధిత రికార్డులను ఎందుకు బహిర్గతం చేయడం లేదు? ఆరోపణలపై సమగ్ర విచారణకు ఆదేశించి వాస్తవాలను వెల్లడిస్తారా? లేక ఇదే విధంగా మౌనం కొనసాగిస్తారా? అనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.




**ఆరోగ్యజ్యోతి, వెబ్ డెస్క్ :** వర్షాకాలం వచ్చిందంటే వాతావరణంలో మార్పులతో పాటు పలు రకాల సీజనల్ వ్యాధుల ముప్పు కూడా పెరుగుతుంది. వర్షపు నీరు నిల్వ ఉండటం, దోమల వృద్ధికి అనుకూల పరిస్థితులు ఏర్పడటం, తాగునీరు కలుషితం కావడం, పారిశుధ్య లోపాలు, ఆహారం కలుషితం కావడం వంటి కారణాలతో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, అతిసారం, టైఫాయిడ్, పచ్చకామెర్లు వంటి వ్యాధులు ఎక్కువగా కనిపించే అవకాశం ఉంది.

### దోమలతో వచ్చే వ్యాధులపై అప్రమత్తత

వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నిలిచే నీరు దోమల పెరుగుదలకు అనుకూలంగా మారుతుంది. ముఖ్యంగా డెంగ్యూ వ్యాప్తి చేసే ఏడిస్ దోమలు ఇళ్లలోని నీటి తొట్టెలు, పాత టైర్లు, పూలకుండీలు, పనికిరాని డబ్బాలు వంటి చిన్న నీటి నిల్వల్లోనూ పెరుగుతాయి. ఈ దోమలు ప్రధానంగా పగటి సమయంలో కుడతాయి.

### మలేరియా

మలేరియా సోకిన దోమ కుట్టడం ద్వారా వ్యాధి వ్యాపిస్తుంది. జ్వరం, చలి, వణుకు, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపించవచ్చు. జ్వరం వచ్చిన వెంటనే కారణాన్ని నిర్ధారించుకోవడం, అవసరమైన పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం. సకాలంలో నిర్ధారణ, పూర్తి చికిత్స తీసుకోవడం ద్వారా తీవ్రమైన మలేరియాను నివారించవచ్చు.

### డెంగ్యూ

అకస్మాత్తుగా అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కండరాలు--కీళ్ల నొప్పులు, ఆకలి తగ్గడం, వికారం, వాంతులు వంటి లక్షణాలు డెంగ్యూలో కనిపించవచ్చు. తరచుగా వాంతులు, రక్తస్రావం, తీవ్రమైన నీరసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

### చికున్‌గున్యా

చికున్‌గున్యా కూడా దోమల ద్వారా వ్యాపించే వైరస్ వ్యాధి. జ్వరం, తీవ్రమైన కీళ్ల నొప్పులు, శరీర నొప్పులు, అలసట వంటి లక్షణాలు కనిపించవచ్చు. డెంగ్యూ, చికున్‌గున్యా లక్షణాల్లో కొంత పోలిక ఉండటంతో స్వయంగా మందులు వేసుకోకుండా వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

### కలుషిత నీటితో వచ్చే వ్యాధులు

వర్షాల సమయంలో తాగునీటి వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉంటుంది. కలుషిత నీరు, అపరిశుభ్రమైన ఆహారం వల్ల అతిసారం, టైఫాయిడ్, పచ్చకామెర్లు వంటి వ్యాధులు వ్యాప్తి చెందవచ్చు.

### అతిసారం

తరచుగా విరేచనాలు, వాంతులు, కడుపు నొప్పి వంటి సమస్యలు కనిపించవచ్చు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల్లో శరీరంలోని నీరు మరియు లవణాలు తగ్గిపోయే ప్రమాదం ఉంటుంది. తగిన ద్రవాలు తీసుకోవడం, అవసరమైతే వైద్యుల సూచనతో నోటి ద్వారా ద్రవ లవణాల ద్రావణం తీసుకోవడం కీలకం. తీవ్ర నీరసం, నిరంతర వాంతులు లేదా పరిస్థితి మెరుగుపడకపోతే వైద్యుడిని సంప్రదించాలి.

### పచ్చకామెర్లు

హెపటైటిస్-ఏ వైరస్ ప్రధానంగా కలుషితమైన ఆహారం, నీరు లేదా సోకిన వ్యక్తితో సంబంధం ద్వారా వ్యాపిస్తుంది. కళ్లలో, చర్మంలో పసుపు రంగు, ముదురు మూత్రం, అలసట, ఆకలి తగ్గడం, వికారం వంటి లక్షణాలు కనిపించవచ్చు. సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన ఆహారం, చేతుల పరిశుభ్రత పాటించడం వ్యాధి నివారణలో కీలకం.

ఆరోగ్యజ్యోతి | జనరల్ న్యూస్ | 20 - 08 - 2024 | 2




**టైఫాయిడ్**

కలుషిత ఆహారం, నీటి ద్వారా టైఫాయిడ్ వ్యాప్తి చెందే అవకాశం ఉంది. దీర్ఘకాలిక జ్వరం, తలనొప్పి, నీరసం, కడుపు సంబంధిత సమస్యలు వంటి లక్షణాలు కనిపించవచ్చు. నిర్ధారణ కోసం వైద్యుల సలహాతో పరీక్షలు చేయించుకోవాలి.

**వర్షాకాలంలో మరికొన్ని జబ్బులు**

వర్షాకాలంలో లెప్టోస్పిరోసిస్, స్క్రబ్ టైఫస్, జపనీస్ ఎన్సెఫలైటిస్ వంటి వ్యాధులు కూడా కొన్ని ప్రాంతాల్లో కనిపించవచ్చు. జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలు అనేక వ్యాధుల్లో కనిపించవచ్చు కాబట్టి లక్షణాల ఆధారంగా మనమే వ్యాధిని నిర్ధారించుకోకుండా వైద్యుల సలహా తీసుకోవాలి.

**ఇంటి పరిసరాలే తొలి రక్షణ కవచం**

ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలి. నీటి తొట్టెలు, బకెట్లు, పూలకుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పనికిరాని డబ్బాలను పరిశుభ్రంగా ఉంచాలి. నిల్వ నీటిని క్రమం తప్పకుండా ఖాళీ చేసి పాత్రలను శుభ్రం చేయాలి. దోమల కాటు నుంచి రక్షణకు కిటికీలకు జాలీలు, దోమతెరలు వంటి సాధనాలను ఉపయోగించడం, అవసరమైనప్పుడు దోమల నివారణ చర్యలు చేపట్టడం ఉపయోగకరం.

**తాగునీరు.. ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ**

వర్షాకాలంలో సాధ్యమైనంత వరకు సురక్షితమైన తాగునీటినే ఉపయోగించాలి. ఆహారాన్ని మూతపెట్టి ఉంచాలి. చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. బయట బహిరంగంగా ఉంచిన ఆహారం, పరిశుభ్రతపై అనుమానం ఉన్న నీరు తీసుకోకపోవడం మంచిది. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండటం ద్వారా నీటి ద్వారా వ్యాపించే అనేక అంటువ్యాధులను నివారించవచ్చు.

**జ్వరం వస్తే నిర్లక్ష్యం వద్దు**

వర్షాకాలంలో జ్వరం వచ్చిందంటే అది సాధారణ జ్వరమేనని భావించి రోజులు గడపడం ప్రమాదకరం. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, స్క్రబ్ టైఫస్, లెప్టోస్పిరోసిస్ తదితర వ్యాధుల లక్షణాలు ఒకదానితో మరొకటి పోలి ఉండవచ్చు. అందువల్ల జ్వరం కొనసాగితే లేదా పరిస్థితి విషమిస్తే సమీప వైద్యుడిని సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి.

**ప్రజలందరి బాధ్యత**

వర్షాకాల వ్యాధులను అరికట్టడం కేవలం వైద్యశాఖ బాధ్యత మాత్రమే కాదు. ప్రతి ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడటం, పరిశుభ్రమైన నీరు--ఆహారం తీసుకోవడం, దోమల పెరుగుదలను అడ్డుకోవడం, జ్వరం వచ్చినప్పుడు సకాలంలో వైద్య సేవలు పొందడం ద్వారా కుటుంబంతో పాటు సమాజ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.

**వర్షం వస్తే ఆనందం ఉండాలి.. వ్యాధుల భయం కాదు.**

**పరిశుభ్రత, అప్రమత్తత, సకాలంలో వైద్యం – ఆరోగ్యకరమైన వర్షాకాలానికి మూడు రక్షణ కవచాలు.**

## సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నాను..కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా



వెబ్ డెస్క్: కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా గుండె సంబంధితసమస్యతో ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో చేరి యాంజియోప్లాస్టీ చేయించుకున్న విషయం తెలిసిందే. అయితే ఆయన ఆసుపత్రి నుంచి విజయవంతంగా డిశ్చార్జ్ అయ్యారు. ఆగస్టు 13న స్వల్ప అస్వస్థతకు గురికావడంతో ఎయిల్స్ లో చేరిన ఆయనకు వైద్యులు కొరోనరీ యాంజియోగ్రఫీ పరీక్షలు నిర్వహించి, ఆగస్టు 17న విజయవంతంగా యాంజియోప్లాస్టీ పూర్తి చేశారు. అనంతరం కార్డియాలజీ విభాగంలో వైద్యుల పర్యవేక్షణలో ఉండి కోలుకున్న ఆయన, బుధవారం సంపూర్ణ ఆరోగ్యంతో ఆసుపత్రి నుంచి నివాసానికి చేరుకున్నారు. ఈ క్రమంలో తాను సంపూర్ణ ఆరోగ్యంతో, క్షేమంగా ఉన్నానని స్వయంగా జేపీ నడ్డా సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించారు. ఆస్పత్రిలో ఉన్న సమయంలో తనకు అత్యుత్తమ వైద్య సేవలు అందించి అంకితభావంతో చూసుకున్న ఎయిమ్స్ వైద్యులు, నర్సింగ్ మరియు సహాయక సిబ్బందికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తాను త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేసి, సందేశాలు, ఫోన్ కాల్స్ ద్వారా యోగక్షేమాలు విచారించిన శ్రేయోభిలాషులు, పార్టీ శ్రేణులు మరియు ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన కోలుకోవడం పట్ల కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## దుద్దెనపల్లిలో పల్లె దవాఖాన ప్రారంభం



హుస్నాబాద్, ఆగస్టు 19 , (ఆరోగ్యజ్యోతి): కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని గ్రామ ప్రజలతో మమేకమయ్యారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే ప్రజా పాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

## మూడు జీవో లు వెంటనే అమలు చేయాలి – రామ రాజేష్ ఖన్నా డిమాండ్లి



హైదరాబాద్, (ఆరోగ్యజ్యోతి): గత ఏడాది జూలైలో ప్రభుత్వం మూడు జీవోలు 1195, 1190, 1187 వెంటనే అమలు చేసి, వాటి ప్రకారం వేతనాలు చెల్లించాలని ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. కోఠీలోని డీ.హెచ్. క్యాంపస్లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ ఆరోగ్య మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులంతా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారేనని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని రామ రాజేష్ ఖన్నా విమర్శించారు. 78 రకాల క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు కేడర్ ఫిక్సేషన్ చేసి, రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా బేసిక్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలా సంవత్సరాలు గా ఉద్యోగులు కనీస వేతనాల కోసం పోరాడుతున్నా అధికారుల నుంచి స్పందన లేదని, ఇతర సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆరోపించారు.జీవోలు అమలు చేసి బకాయిలు చెల్లించాలి.కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో నడిచే జాతీయ ఆరోగ్య మిషన్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బేసిక్ వేతనాలు రెండూ అందడం లేదని, శ్రమదోపిడీ జరుగుతోందని ఆయన అన్నారు. గత ఏడాది 17 జులై 2025 రోజున విడుదలైన 3 జీ.ఓ.లు 1195, 1190, 1187లను అమలు చేసి, అప్పటి నుంచి రావాల్సిన వేతన బకాయిలు, ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

**అధికారులకు వినతిపత్రం.. హామీతో విరమణ**

అనంతరం కమిషనర్ సర్వే సంగీత సత్యనారాయణ (ఐఏఎస్), చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగార్జునకు ఉద్యోగుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.మూడు జీవోలను అమలు చేసి 2026 (సెప్టెంబర్ , అక్టోబర్) లోపు వేతనాలు చెల్లిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు. ఒకవేళ సెప్టెంబర్ లేదా అక్టోబర్లో పెరిగిన వేతనాలు రాకుంటే యధావిధిగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్ హెచ్ ఎం 17 వేల మందితో సమ్మెకు దిగుతామని ప్రభుత్వాన్ని ఈ సభ ముఖంగా తెలియపరిచారు.

## సీజనల్ వ్యాధుల కట్టడికి పకడ్బందీ చర్యలు – మాతా శిశు మరణాలు తగ్గించాలి..

### 30 ఏళ్లు దాటిన వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు

### ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డేగా పాటించాలి: డీఎంహెచ్‌వో డాక్టర్ బి. రాజశ్రీ



నిజామాబాద్, (ఆరోగ్యజ్యోతి): సీజనల్ వ్యాధుల నియంత్రణతో పాటు మాతా శిశు మరణాలను తగ్గించేందుకు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. రాజశ్రీ అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు, మాతా శిశు మరణాలు, జీవనశైలి వ్యాధులు, క్షయ వ్యాధి, వ్యాధి నిరోధక టీకాలపై జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీటి నిల్వలను తొలగించాలని, నీటి ట్యాంకులను వారానికి ఒకసారి శుభ్రం చేయాలని తెలిపారు. క్లోరినేషన్ చేసిన నీటినే తాగాలని సూచించారు. ఖాళీ స్థలాలు, మురుగునీటి నిల్వల్లో దోమల లార్వా నివారణకు ఆయిల్ బాల్స్ వినియోగించాలని ఆదేశించారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో ఇంటి చుట్టుపక్కల 50 ఇళ్ల వరకు పైరెత్రం స్ప్రే, 100 ఇళ్ల వరకు టెమిఫాస్ స్ప్రే చేపట్టాలని సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహించి అనుమానిత జ్వర బాధితులను గుర్తించడంతో పాటు ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని, ప్రతిరోజూ రక్త పరీక్షలు చేయాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో యాంటీ లార్వల్ చర్యలు, ఫాగింగ్ నిర్వహించాలని తెలిపారు. డెంగ్యూ బాధితులు తగినంత ద్రవ పదార్థాలు తీసుకుంటూ విశ్రాంతి తీసుకోవాలని, వైద్యుల సూచన మేరకు మందులు వాడాలని సూచించారు. ప్రతి శు క్రవారం 'ఫ్రైడే డ్రై డే' నిర్వహించి దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను తొలగించాలని చెప్పారు. పాఠశాలలు, కళాశాలల్లో సీజనల్ వ్యాధులపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నీటి కాలుష్యం ద్వారా వ్యాపించే టైఫాయిడ్, డయేరియా, అతిసారం, కలరా వంటి వ్యాధులను అరికట్టేందుకు నీటి పరీక్ష కిట్లతో నాణ్యతను నిరంతరం పరిశీలించాలని తెలిపారు. మాతా శిశు మరణాలను 10లోపు ఉండేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చిన్నారుల్లో క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స అందించాలని, క్షయ నిర్ధారణ పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. క్షయ బాధితులు తప్పనిసరిగా ఆరు నెలల చికిత్సా కోర్సును పూర్తి చేయాలని సూచించారు. 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ పరీక్షలుజీవనశైలి వ్యాధుల నియంత్రణలో భాగంగా 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికీ అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ తదితర వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని డీఎంహెచ్‌వో ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పరీక్షలను పూర్తి చేసి ఎంఓ లాగిన్‌లో నమోదు చేయాలని, ఇప్పటికే చికిత్స పొందుతున్న వారిని లైన్‌లిస్ట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.వ్యాధి నిరోధక టీకాలతో నియంత్రించగల వ్యాధులను అరికట్టేందుకు అర్హులైన ప్రతి ఒక్కరికీ టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుమానిత ఏఎఫ్‌పీ, మీజిల్స్ తదితర కేసులను గుర్తించి నమూనాలు సేకరించి పరీక్షలకు పంపాలని ఆదేశించారు.

ఈ సమీక్షలో డీటీసీవో డాక్టర్ దేవి నాగేశ్వరి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ శ్రావ్య, జిల్లా ఫార్మసీ సూపర్‌వైజర్ నారాయణ, ఎస్‌వో రాజేశ్వర్, డిప్యూటీ డెమో దుర్గారావు, డీహెచ్‌ఈ ఘన్‌పూర్ వెంకటేశ్వర్లు, వివిధ పీహెచ్‌సీల వైద్యాధికారులు, సీహెచ్‌వోలు, హెచ్‌ఈలు, హెచ్‌ఈఓలు, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆయుష్ విద్యార్థుల పోరాటానికి బీజేపీ మద్దతు

- ఎర్రగడ్డ ఆసుపత్రిలో విద్యార్థులతో రామ్‌చందర్‌రావు భేటీ
- స్టైపెండ్ అసమానతలపై ఆందోళన వ్యక్తం
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విమర్శలు
- న్యాయమైన డిమాండ్లకు అండగా ఉంటామన్న హామీ




హైదరాబాద్, ఆగస్టు 19, (ఆరోగ్యజ్యోతి): ఎర్రగడ్డలోని ఆయుర్వేద ఆసుపత్రిలో స్టైపెండ్ పెంపు కోసం ఆందోళన చేస్తున్న ఆయుష్ విద్యార్థులను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్‌రావు బుధవారం కలిసి వారికి సంఘీభావం తెలిపారు. గత అనేక రోజులుగా కొనసాగుతున్న ఈ ఆందోళనలో పాల్గొన్న విద్యార్థుల సమస్యలను ఆయన నేరుగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల డిమాండ్లు న్యాయబద్ధమైనవేనని పేర్కొంటూ వారి పోరాటానికి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయుష్ విద్యార్థులకు చెల్లిస్తున్న స్టైపెండ్ దాదాపు పదేళ్లకు పైగా గణనీయమైన పెంపు లేకుండానే కొనసాగుతోందని రామ్‌చందర్‌రావు అన్నారు. జీవన వ్యయాలు పెరిగినా, వైద్య విద్యలో ఖర్చులు అధికమైనా విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. విద్యార్థుల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అల్లోపతి విభాగంలోని విద్యార్థులతో పోలిస్తే ఆయుష్ విద్యార్థులకు అందుతున్న స్టైపెండ్ చాలా తక్కువగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే వైద్య సేవా రంగంలో పనిచేసే విద్యార్థుల మధ్య ఇంతటి వ్యత్యాసం ఉండటం సమంజసం కాదన్నారు. ముఖ్యంగా పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఆయుష్ వైద్యులకు దాదాపు అల్లోపతి విద్యార్థులతో సమాన స్థాయిలో స్టైపెండ్ అందుతోందని, తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయుష్ విద్యార్థుల సమస్యలు కొత్తవి కావని, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా వాటిని పరిష్కరించడంలో విఫలమైందని రామ్‌చందర్‌రావు ఆరోపించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఆందోళనను పట్టించుకోవడం లేదని విమర్శించారు. పదహారు రోజులుగా విద్యార్థులు నిరసనలు కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.వైద్య విద్యార్థుల సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా మానవతా దృక్పథంతో చూడాలని ఆయన సూచించారు. రాష్ట్ర ఆరోగ్య రంగానికి సేవలందించే భవిష్యత్ వైద్యులను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు స్టైపెండ్ పెంపుతో పాటు బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆందోళన చేస్తున్న ఆయుష్ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు బీజేపీ వారి వెంటే ఉంటుందని రామ్‌చందర్‌రావు స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైన ప్రతి వేదికపై వారి తరఫున పోరాడతామని చెప్పారు. ఆయుష్ వైద్య విద్యకు తగిన గౌరవం, ప్రోత్సాహం లభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని మరోసారి కోరారు.

# మందుల కొరతకు చెక్ పెట్టాలి..
# వైద్యులు--ఫార్మసీ అధికారుల సమన్వయంతో వార్షిక ఇండెంట్లు



ములుగు, ఆగస్టు 19 (ఆరోగ్యజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చూడటానికి ఆసుపత్రిలోని అన్ని స్పెషలిస్ట్ విభాగాలకు చెందిన వైద్యులు, ఫార్మసీ అధికారులు సంయుక్తంగా వార్షిక మందుల ఇండెంట్లను రూపొందించాలని ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు.బుధవారం ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర వైద్య మరియు మౌలిక సౌకర్యాల అభివృద్ధి సంస్థ (౧+మీ×ణజ) సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలోని అన్ని స్పెషలిస్ట్ విభాగాధిపతులు, వైద్యులు పాల్గొన్న ఈ సమావేశంలో సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులు, సర్జికల్స్‌పై వైద్యులకు పూర్తి అవగాహన ఉండాలని సూపరింటెండెంట్ తెలిపారు.మందుల కొరత ఏర్పడకుండా సెంట్రల్ మెడిసిన్ స్టోర్ అధికారులతో ఆసుపత్రి అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. ప్రతి విభాగానికి అవసరమైన మందులు, సర్జికల్స్‌ను వినియోగం ఆధారంగా ముందుగానే గుర్తించి, అవసరమైన సమయంలో ఇండెంట్ పెట్టి తెప్పించుకోవాలని అన్నారు.ఆసుపత్రిలోని అన్ని విభాగాల వైద్యులు సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ద్వారా అందుబాటులో ఉన్న మందులు, సర్జికల్స్ వివరాలను తెలుసుకుని, ఆసుపత్రి అవసరాలకు అనుగుణంగా వాటిని సక్రమంగా వినియోగించాలని సూచించారు. రోగులకు మందుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.పూర్వపు వరంగల్ ఉమ్మడి జిల్లాల సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఇన్‌చార్జ్ ఫార్మసీ ఆఫీసర్ ఉప్పు భాస్కరరావు మాట్లాడుతూ, ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులు, ఫార్మసీ అధికారులతో తరచూ సమన్వయ సమావేశాలు నిర్వహించడం ద్వారా మందుల కొరతను మరింత సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ద్వారా ఆసుపత్రులకు సరఫరా చేస్తున్న 628 రకాల మందులు, 536 రకాల సర్జికల్స్కు సంబంధించిన బుక్‌లెట్లను ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులందరికీ జమీా అధికారులు అందజేశారు.ఈ సమావేశంలో డాక్టర్ బిక్షపతిరావు, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ శ్రీకళ, డాక్టర్ లక్పతి, డాక్టర్ సుప్రియ, డాక్టర్ అనూష, ఫార్మసీ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, ములుగు జిల్లా సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఫార్మసీ అధికారులు సమ్ములు, కె. శ్రీనివాస్, జమీా సిబ్బంది పి. రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో....
## రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు ఆరోగ్య బీమా పెంపు




తమిళనాడు, (ఆరోగ్యజ్యోతి): తమిళనాడు ప్రజలకు ముఖ్యమంత్రి విజయ్ శుభవార్త ప్రకటించారు. ముఖ్యమంత్రి సమగ్ర ఆరోగ్య బీమా పథకం కింద కుటుంబాలకు ఏటా అందించే ఆరోగ్య బీమా పరిమితిని రూ.5 లక్షల నుంచి ఏకంగా రూ.25 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. ఆదాయం, ప్రాంతంతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనారోగ్యంతో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా వైద్య ఖర్చులకు ఈ బీమా పథకం అండగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.ప్రస్తుతం ఉన్న రూ.5 లక్షల బీమా పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం ద్వారా తీవ్రమైన అనారోగ్యాలకు, ఖరీదైన వైద్య చికిత్సలకు కూడా కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా లభించే అవకాశం ఉంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిర్ణయం ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా ఆరోగ్య రంగంలో మరిన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు.ఇదే సమయంలో ప్రభుత్వ రంగ సంస్థ ఆవి?? ద్వారా సేకరించే పాల ధరను కూడా పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పటివరకు లీటరు పాలకు రూ.38 చెల్లిస్తుండగా, ఇకపై రూ.41 చెల్లించనున్నట్లు తెలిపారు. పాల సేకరణ ధర పెంపుతో రాష్ట్రంలోని 3.16 లక్షలకుపైగా పాల ఉత్పత్తిదారులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కొంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ పాల ఉత్పత్తిదారుల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు.పాల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర అందితే పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. పాల ఉత్పత్తి రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఉత్పత్తిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో పాల సేకరణ ధర పెంపుపై తగిన చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విజయ్ విమర్శించారు. ప్రస్తుతం పాల ఉత్పత్తిదారుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని ధర పెంచినట్లు చెప్పారు. మరోవైపు రాష్ట్రంలోని శాసనసభ్యులకు ప్రభుత్వ ఖర్చుతో కార్లను అందజేయనున్నట్లు కూడా ప్రకటించారు. వాహనాల నిర్వహణ, ఇంధనం, డ్రైవర్ జీతం వంటి ఖర్చుల కోసం ప్రతి నెలా రూ.75 వేల ప్రత్యేక భత్యాన్ని మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

ఆరోగ్య బీమా పరిమితిని గణనీయంగా పెంచడంతో పాటు పాల ఉత్పత్తిదారులకు ధర పెంపు, ప్రజాప్రతినిధులకు వాహన సదుపాయాలు వంటి పలు నిర్ణయాలను ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ నిర్ణయాల అమలు విధానం, అర్హతలు, బీమా పథకం ద్వారా అందించే వైద్య సేవల వివరాలను ప్రభుత్వం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## టిమ్స్‌కు 726 మంది రోగులు



అమీర్‌పేట్, (ఆరోగ్యజ్యోతి): డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆసుపత్రికి బుధవారం ఏకంగా 726 మంది రోగులు రావడంతో ఔట్ పేషెంట్ విభాగం కిటకిటలాడింది. రెండు నెలలుగా ట్రయల్ రన్ పేరిట ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సేవలను అందిస్తున్నారు. అయితే ఇంత భారీ సంఖ్యలో రోగులు ఒకే రోజు రావడం ఇదే తొలిసారి కావడంతో ఆసుపత్రి ప్రాంగణంలో సందడి నెలకొంది. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి రోగులు, వారి సహాయకులు ఆసుపత్రికి చేరుకున్నారు.

ఆసుపత్రిలోని బీ-బ్లాక్‌లో ఏర్పాటు చేసిన ఓపీ విభాగంలో ఉదయం 8.30 గంటలకు రోగుల నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. మధ్యాహ్నం 12 గంటల వరకు నమోదు కొనసాగింది. నమోదు చేసుకున్న రోగులను సంబంధిత వైద్య విభాగాలకు పంపించి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. 726 మంది రోగులు ఓపీలో నమోదు చేసుకోవడంతో బీ, సీ బ్లాకుల్లోని పలు వైద్య విభాగాలు రద్దీగా మారాయి. వైద్య పరీక్షల కోసం వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆసుపత్రి అధికారులు ఏర్పాట్లు చేశారు.రోగుల రద్దీ పెరగడంతో ఆసుపత్రి సిబ్బంది, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు. రోగులు ఒకేచోట గుమిగూడకుండా క్రమబద్ధంగా వైద్య విభాగాలకు వెళ్లేలా చర్యలు చేపట్టారు. ఓపీ సేవలకు రోగుల నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో రానున్న రోజుల్లో రోగుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ట్రయల్ రన్‌లో భాగంగా ఓపీ సేవలు కొనసాగుతుండగా, ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్య సేవలపై రోగులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఇదిలా ఉండగా, టిమ్స్ ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్ సేవలను ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభించే అవకాశం ఉంది. ఆసుపత్రిలో ప్రస్తుతం పరిశుభ్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద ఇన్‌పేషెంట్ సేవల ప్రారంభంపై సమాచారం అందిస్తూ అధికారులు బోర్డును ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో పరిశుభ్రత పనులు జరుగుతున్నందున కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, ఇన్‌పేషెంట్ సేవలను ఈ నెల 21 నుంచి ప్రారంభిస్తామని టిమ్స్ డైరెక్టర్ పేరిట ఏర్పాటు చేసిన బోర్డులో పేర్కొన్నారు. ఇన్‌పేషెంట్ సేవలు ప్రారంభమైతే ఆసుపత్రిలో వైద్య సేవల పరిధి మరింత విస్తరించి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## ఎస్.ఆర్.ఆర్.తోట ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన... డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.బీ. రాజిరెడ్డి



వరంగల్,(ఆరోగ్యజ్యోతి): ఎస్ ఆర్ ఆర్ తోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వరంగల్ డిఎంహెచ్వో డాక్టర్ రాజిరెడ్డి సందర్శించారు.. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్.ఆర్.ఆర్.తోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సేవల పర్యవేక్షణ, అందిస్తున్న వైద్య సేవలు అనగా వ్యాక్సినేషన్, ఏ.ఎన్.సీ క్లినిక్ వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి సమీక్షించారు.ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.బి. రాజిరెడ్డి మాట్లాడుతూ.. రోగులకు అందుతున్న సేవలు, వైద్య రికార్డులు, ఔషధాల లభ్యత, మాతా - శిశు ఆరోగ్య సేవలు, వ్యాధి నిరోధక కార్యక్రమాలు, యూ-విన్, ఎన్.సి.డీ, టీకా కార్యక్రమం తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణను పరిశీలించారు. సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని , హాస్పిటల్ స్టాఫ్ కు పలు సూచనలు అందించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలియజేశారు.జిల్లాలోని అన్ని ఆరోగ్య సంస్థల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వరంగల్ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని డాక్టర్. రాజిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.ఆర్ తోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనిత, నర్సింగ్ ఆఫీసర్ మంజుల, ఎల్.టి.మౌనిక, రామ రాజేష్ ఖన్నా , ఫార్మసీ ఆఫీసర్ నూకల అంజి యాదవ్, అకౌంటెంట్ శ్వేత, గూడెపు ప్రభాకర్ మరియు కృష్ణవేణి పాల్గొన్నారు....

## పిల్లలకు అన్నిరకాల టీకాలు ఇప్పించాలి - డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్



మంచిర్యాల కలెక్టరేట్/ నస్పూర్, ఆగస్టు 19 ,(ఆరోగ్యజ్యోతి): పిల్లలకు పుట్టినప్పటి నుంచి 16 సంవత్సరాలు వచ్చే వరకు ఇవ్వాల్సిన టీకాలను కచ్చితంగా వేయించాలని డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ అన్నారు. నస్పూర్ పట్టణం తాళ్లపల్లి పునరావాస కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులు, పరిశీలించి వ్యాధి నిరోధక టీకాలకు హాజరైనా తల్లులతో మాట్లాడారు. టీకాలు ఇచ్చిన వెంటనే ఇంటికి వెళ ?లకుండా అర్ధగంట సేపు ఆరోగ్య కేంద్రంలోనే ఉండాలని సూచించారు. పిల్లలకు ఇచ్చిన టీకాల వివరాలను సిబ్బంది ఎప్పటికప్పుడు యువిన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. పోర్టర్లను ఏ విధంగా ఓపెన్ చేయాలో స్వయంగా ఓపెన్ చేసి చూపించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ అల్లాడి శ్రీనివాస్, ఏఎన్ఎం స్వరూపరాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నైట్రాజెపామ్ అక్రమ విక్రయాలు చేస్తున్న ముఠా గుట్టురట్టు.. ముగ్గురి అరెస్ట్



హైదరాబాద్, ఆగస్టు19 ,(ఆరోగ్యజ్యోతి): రంగారెడ్డి జిల్లాలో నైట్రాజెపామ్-10 ఎంజీ టాబ్లెట్లు విక్రయిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ముగ్గురి వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 1,840 నైట్రాజెపామ్ టాబ్లెట్లతోపాటు మూడు సెల్ ఫోన్లు, రూ.1000 స్వాధీనం చేసుకున్నారు. ఆగస్టు 18వ తేదీన గార్స్ ఆసుపత్రి సమీపంలో మహ్మద్ అష్ఫాక్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి 800 నైట్రాజెపామ్ టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతడిని విచారించారు. అతడు ఇచ్చిన సమాచారంతో మరో ఇద్దరు నిందితులు రామ్‌జానే, మహ్మద్ ఇమ్రాన్‌లను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి కూడా భారీగా ఈ టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నారు.

## సెలవులు.. తమిళనాడు సర్కారు ప్రకటన



చెన్నై, ఆగస్టు 18,(ఆరోగ్యజ్యోతి): ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు మూడో సంతానానికి కూడా 365 రోజుల పాటు మాతృత్వ సెలవు ఇవ్వనున్నట్టు మంగళవారం తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. ఇంతవరకు మొదటి, రెండు సంతానాలకే ఈ సౌకర్యం ఉండగా దాన్ని విస్తరించింది. ప్రస్తుతం మూడో సంతానానికి 12 వారాల సెలవు ఇస్తుండగా దాన్ని 365 రోజులకు పొడిగించింది. ఈ విషయాన్ని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి డి.శరత్ కుమార్ అసెంబ్లీలో ప్రకటించారు.

# దడపుట్టిస్తున్న డెంగీ.. 10 రోజుల్లో.. 22 కేసుల




బంజారాహిల్స్, ఆగస్టు 19 ,(ఆరోగ్యజ్యోతి): జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగం నిర్లక్ష్యం ఒకవైపు, జలమండలి సిబ్బంది నిర్లక్ష్యం రెండోవైపు. వీటికి తోడు ఎంటమాలజీ విభాగం నిర్వాకం తోడవడంతో నగరంపై డెంగీ పంజా విసిరింది. పదిరోజులుగా నగరంలోని పలు ప్రాంతాల్లో పదుల సంఖ్యలో డెంగీ కేసులు నమోదు కావడంతో జిల్లా వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. నగరంలోని పలు ప్రైవేటు ఆస్పత్రులు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో తీవ్రమైన జ్వరాలతో చేరిన వారిలో గత 10 రోజుల్లో 22 మందికి డెంగీ వ్యాధి నిర్ధారణ కావడం కలకలం రేపుతోంది.బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని మంత్రుల నివాసాల ఎదురుగా శారదా ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్న ఓ వైద్యుడికి వారం రోజుల కిందట డెంగీ వ్యాధి నిర్ధారణ అయింది. ఎన్‌బీటీనగర్‌కు అత్యంత సమీపంలో ఉండే ఈ అపార్ట్‌మెంట్‌లో డెంగీ కేసు నమోదు కావడంపై వైద్యశాఖ అధికారులు పరిశీలన నిర్వహించగా, సమీపంలోని ఖాళీ స్థలంలో భారీ నీటి గుంతలో విపరీతంగా దోమలు ఉత్పత్తి అవుతున్నట్లు గుర్తించారు. దీనికి తోడు ఎన్‌బీటీనగర్‌లోని మల్టీ పర్పస్ కమ్యూనిటీహాల్ ఎదురుగా పదిరోజుల నుంచి సీవరేజ్ పొంగుతోందని, అక్కడే చెత్తను వేస్తుండడంతో దోమలు విజృంభిస్తూ విషజ్వరాల బారిన పడుతున్నారని అధికారులు గుర్తించారు.ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నివాసం ఉంటున్న జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్‌నగర్‌లో నివాసం ఉంటున్న వృద్ధురాలికి తాజాగా డెంగీ వ్యాధి నిర్ధారణ అయిందని తేలింది. ఆమె జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రి చేరి చికిత్స పొందుతున్నట్లు వైద్యశాఖ అధికారులకు సమాచారం అందింది. మూసాపేట, ఖైరతాబాద్, యూసుఫ్‌గూడ, శ్రీరాంనగర్ తదితర ప్రాంతాల్లో సైతం పదుల సంఖ్యలో విషజ్వరాల బారిన పడ్డారని తెలుస్తోంది. డెంగీ ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా వైద్యశాఖ సిబ్బంది స్థానికంగా ఉండే ఎంటమాలజీ విభాగం అధికారులతో కలిసి దోమల నివారణ కోసం చర్యలు చేపట్టింది.అయితే ఎక్కడ చూసినా చెత్తకుప్పలు పేరుకుపోవడం, పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్లు పొంగుతూ రోడ్లపై మురుగునీరు నిలిచిపోవడంతో దోమల విజృంబణను అరికట్టడం కష్టంగా ఉందని ఎంటమాలజీ విభాగం సిబ్బంది సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది డెంగీ కేసులు నమోదయిన ప్రాంతాలను గుర్తించడంతో పాటు దోమలు అధికంగా ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగం అధికారులు నిద్రమత్తులో ఉండడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో డెంగీ ముప్పు పొంచి ఉందని, తక్షణమే అన్ని ప్రభుత్వ విభాగాలు యుద్ధ ప్రాతిపదికన డెంగీ నివారణ చర్యల్లో పాల్గొనకపోతే పెను ప్రమాదం తప్పదని వైద్యశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

నిజాన్ని నిర్భయంగా... ప్రజల ఆరోగ్యమే మా ధ్యేయం

AAROGYA JYOTHI
Health is Wealth

# ఆరోగ్య జ్యోతి

వైద్యం • ఆరోగ్యం | విజ్ఞానం • తెలుగు దినపత్రిక

యు ట్యూబ్ లో | ఆరోగ్య జ్యోతి ఈ పేపర్ లో | వెబ్‌సైట్ లో

www.arogyajyothi.com

# విలేకరులు కావలెను

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆరోగ్య & వైద్య & సామాజిక రంగాలకు చెందిన ఖచ్చితమైన, నిజమైన వార్తల సేకరణ, నివేదికలు వజిల మండల నియోజకవర్గ స్థాయిలో విలేకరులు కావలెను.

## పని చేసే విధానాలు

1. ఆరోగ్య జ్యోతి PDF ఎడిషన్
2. ఆరోగ్య జ్యోతి ఈ-పేపర్
3. ఆరోగ్య జ్యోతి వెబ్‌సైట్
4. ఆరోగ్య జ్యోతి యూట్యూబ్ చానెల్

## అర్హతలు

- వైద్య, ఆరోగ్య, సామాజిక రంగాలపై ఆసక్తి కలిగి ఉండాలి.
- స్థానిక విషయాలు, ఆరోగ్య సమాచారం సేకరించే సామర్థ్యం.
- స్మార్ట్‌ఫోన్ / కెమెరా ఉపయోగించి వార్తలు తీయగలగాలి.
- తెలుగు భాషలో చదవడం, రాయడం, మాట్లాడడం రావాలి.
- నిజాయితీ, బాధ్యతగలవారు అయి ఉండాలి.

జిల్లా బ్యూరోలు | స్టాఫ్ రిపోర్టర్లు | నియోజకవర్గ రిపోర్టర్లు | మండల రిపోర్టర్లు

ఆసక్తి ఉన్నవారు తమ పూర్తి వివరాలను వాట్సాప్ ద్వారా పంపించండి.

### బ్యూరో ఇంచార్జ్

జిల్లాలో ఆరోగ్య & వైద్య రంగానికి సంబంధించిన అన్ని విషయాలు, సమాచారం సమకూర్చాలి. సేకరించి పంపించాలి.

### జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ఆరోగ్య రంగంలో తాజా వార్తలు, ఆసుపత్రులు, ఆరోగ్య శిబిరాలు, వైద్యుల సూచనలు, ప్రజల సమస్యలు, సేకరించి పంపాలి.

### నియోజకవర్గ రిపోర్టర్

తమ నియోజకవర్గంలో ఆరోగ్య సమాచారం, శిబిరాలు, కార్యక్రమాలు, సేకరించి నిరంతర అప్‌డేట్స్ ఇవ్వాలి.

### ముఖ్య గమనిక

న్యూస్ పేపర్ లో రిపోర్టర్ గా జాయిన్ అయ్యే వారికి నిబంధనలు వర్తిస్తాయి.

ఆరోగ్య జ్యోతి న్యూస్ పేపర్ తరపున ఎలాంటి అక్రిడేషన్ కార్డులు ఇవ్వబడవు.

### అవసరమైన డాక్యుమెంట్లు

ఫోటో | ఆధార్ కార్డు | పాన్ కార్డు | విద్యార్హత ధృవపత్రాలు | అర్హతలు ఉంటే పత్రాలు

ఈ నంబర్‌కు మీ వివరాలను WhatsApp పంపండి.

### వివరాలకు

9848025451
(Whatsapp Calls Only)

## తెలంగాణ జిల్లాలు & నియోజకవర్గాలు

**ఆదిలాబాద్**
1. ఆదిలాబాద్
2. బెల్లంపల్లి
3. ఆసిఫాబాద్
4. ఉట్నూర్
5. బోథ్

**కుమ్రాంభీం ఆసిఫాబాద్**
1. కాగజ్‌నగర్
2. ఆసిఫాబాద్
3. చెన్నూరు
4. సిర్పూర్
5. కాగజ్‌నగర్

**నిర్మల్**
1. నిర్మల్
2. బాసర
3. ముధోల్
4. ఖానాపూర్

**మంచిర్యాల**
1. మంచిర్యాల
2. బెల్లంపల్లి
3. లక్సెట్టిపేట

**జగిత్యాల**
1. జగిత్యాల
2. ధర్మపురి
3. కోరుట్ల

**పెద్దపల్లి**
1. పెద్దపల్లి
2. మంథని
3. రామగుండం

**కరీంనగర్**
1. కరీంనగర్
2. చొప్పదండి
3. సదాశివనగర్
4. హుజూరాబాద్

**రాజన్న సిరిసిల్ల**
1. సిరిసిల్ల
2. వేములవాడ

**నిజామాబాద్**
1. నిజామాబాద్ అర్బన్
2. నిజామాబాద్ రూరల్
3. ఆర్మూర్
4. బాన్సువాడ
5. బోధన్

**కామారెడ్డి**
1. కామారెడ్డి
2. ఎల్లారెడ్డి
3. నిజాంసాగర్

**మెదక్**
1. మెదక్
2. సిద్దిపేట
3. సంగారెడ్డి
4. పటాన్ చెరు

**సంగారెడ్డి**
1. సంగారెడ్డి
2. జహీరాబాద్
3. పటాన్ చెరు
4. కోహీర్

**వికారాబాద్**
1. వికారాబాద్
2. తాండూర్
3. కొడంగల్
4. పరిగి
5. మహబూబ్‌నగర్

**మహబూబ్ నగర్**
1. మహబూబ్ నగర్
2. గద్వాల
3. జడ్చర్ల
4. నాగర్‌కర్నూల్
5. కొల్లాపూర్

**నాగర్‌కర్నూల్**
1. నాగర్‌కర్నూల్
2. అచ్చంపేట
3. కొల్లాపూర్

**వనపర్తి**
1. వనపర్తి
2. మక్తల్
3. వెల్దండ
4. కొత్తకోట

**జోగులాంబ గద్వాల**
1. జోగులాంబ గద్వాల
2. అలంపూర్

**యాదాద్రి భువనగిరి**
1. భువనగిరి
2. ఆలేరు
3. యాదాద్రి

**సూర్యాపేట**
1. సూర్యాపేట
2. హుజూర్‌నగర్

**నల్గొండ**
1. నల్గొండ
2. దేవరకొండ
3. నియోజకవర్గ
4. మిర్యాలగూడ
5. హాలియా

## ఆంధ్రప్రదేశ్ జిల్లాలు & నియోజకవర్గాలు

**శ్రీకాకుళం**
1. శ్రీకాకుళం
2. ఆముదాలవలస
3. ఇచ్ఛాపురం
4. టెక్కలి
5. పలాస

**విజయనగరం**
1. విజయనగరం
2. నెల్లిమర్ల
3. బొబ్బిలి
4. గజపతినగరం
5. చీపురుపల్లి

**విశాఖపట్నం**
1. విశాఖపట్నం ఈస్ట్
2. విశాఖపట్నం వెస్ట్
3. గాజువాక
4. భీమిలి
5. చోడవరం

**అనకాపల్లి**
1. అనకాపల్లి
2. నర్సీపట్నం
3. పాయకరావుపేట
4. రామచంద్రపురం
5. పెదబయలు

**కాకినాడ**
1. కాకినాడ రూరల్
2. కాకినాడ సిటీ
3. పిఠాపురం
4. మండపేట
5. తుని

**తూర్పు గోదావరి**
1. అమలాపురం
2. రాజమండ్రి సిటీ
3. రాజమండ్రి రూరల్
4. కొవ్వూరు
5. నిడదవోలు

**ఏలూరు**
1. ఏలూరు
2. తిరువూరు
3. కొవ్వూరు
4. జంగారెడ్డిగూడెం

**పశ్చిమ గోదావరి**
1. నరసాపురం
2. భీమవరం
3. ఉండి
4. పాలకొల్లు
5. తణుకు

**కృష్ణా**
1. మచిలీపట్నం
2. గుడివాడ
3. పెనమలూరు
4. విజయవాడ సిటీ
5. విజయవాడ వెస్ట్

**గుంటూరు**
1. గుంటూరు వెస్ట్
2. గుంటూరు ఈస్ట్
3. మంగళగిరి
4. తెనాలి
5. ప్రత్తిపాడు

**బాపట్ల**
1. బాపట్ల
2. చీరాల
3. వేమూరు
4. అద్దంకి
5. సంతనూతలపాడు

**ప్రకాశం**
1. ఒంగోలు
2. పొదిలి
3. కనిగిరి
4. దర్శి
5. చిలకలూరిపేట

**నెల్లూరు**
1. నెల్లూరు రూరల్
2. నెల్లూరు సిటీ
3. కావలి
4. ఉదయగిరి
5. వెంకటగిరి

**తిరుపతి**
1. తిరుపతి
2. శ్రీకాళహస్తి
3. పీలేరు
4. సూళ్లూరుపేట
5. పుంగనూరు

**చిత్తూరు**
1. చిత్తూరు
2. పలమనేరు
3. పూతలపట్టు
4. తిరుపతి
5. మదనపల్లి

**కడప**
1. ప్రొద్దుటూరు
2. కమలాపురం
3. రాజంపేట
4. మైదుకూరు
5. జమ్మలమడుగు

**అనంతపురం**
1. అనంతపురం అర్బన్
2. అనంతపురం రూరల్
3. హిందూపురం
4. రాయదుర్గం
5. గుంతకల్

**శ్రీ సత్యసాయి**
1. పుట్టపర్తి
2. ధర్మవరం
3. పెనుకొండ
4. మడకశిర
5. హిందూపురం

**అల్లూరి సీతారామరాజు**
1. అల్లూరి సీతారామరాజు
2. రంపచోడవరం

**వైఎస్సార్ కడప**
1. జమ్మలమడుగు
2. ప్రొద్దుటూరు

ప్రజల ఆరోగ్యం - మా లక్ష్యం | నిజమైన వార్త - మా ధర్మం | ఆరోగ్య జ్యోతి - ప్రజల పక్షపాతి

Printed and Published by Kadam Naresh Kumar , Publications on of Sri Akshara Door No 4-104 Ramnagar Word No-11, Adilabad, Dist ADILABAD -504001 Telangana. Editor: by Kadam Naresh Kumar Door No 4-104 Ramnagar Word No-11, Adilabad, Dist ADILABAD -504001 Telangana.RNI No -